# 1 దినవృత్తాంతములు 9వ అధ్యాయము

1 ఈ ప్రకారము ఇశ్రాయేలీయులందరును తమ వంశముల చొప్పున సరిచూడబడినమీద వారిపేళ్లు
ఇశ్రాయేలు రాజుల గ్రంథమందు వ్రాయబడెను. యూదావారు చేసిన ద్రోహమునకై వారు బాబెలునకు చెరగొనిపోబడిరి.
2 తమ స్వాస్థ్యములైన పట్టణములలో మునుపు 2 కాపురమున్న వారెవరనగా ఇశ్రాయేలీయులును యాజకులును
లేవీయులును నెతీనీయులును. 3 యూదావారిలోను బెన్యామీనీయులలోను ఎఫ్రాయిము మనష్షే సంబంధులలోను
యెరూషలేమునందు కాపురమున్న వారెవరనగా 4 యూదా కుమారుడైన పెరెసు సంతతివాడగు బానీ కుమారుడైన
ఇమ్రీకి పుట్టిన ఒమ్రీ కుమారుడగు అమీహూదునకు జననమైన ఊతైయు. 5 షిలోనీయుల పెద్దవాడైన
ఆశాయాయు వాని పిల్లలును. 6 జెరహు సంతతివారిలో యెవుయేలు వాని సహోదరులైన ఆరువందల
తొంబదిమంది, 7 బెన్యామీనీయులలో సెనూయా కుమారుడైన హోదవ్యాకు పుట్టిన మెషుల్లాము కుమారుడగు
సల్లు, 8 యెరోహాము కుమారుడైన ఇబ్నెయా, మిక్రికి పుట్టిన ఉజ్జీ కుమారుడైన ఏలా, ఇబ్నీయా కుమారుడైన
రగూవేలునకు పుట్టిన షెఫట్యా కుమారుడగు మెషుల్లాము. 9 వీరును వీరి సహోదరులును తమ తమ వంశముల
పట్టీల చొప్పున తొమ్మిదివందల ఏబది ఆరుగురు; ఈ మనుష్యు లందరును తమ పితరుల వంశములనుబట్టి తమ
పితరుల యిండ్లకు పెద్దలు. 10 యాజకులలో యెదాయా యెహోయారీబు యాకీను, 11 దేవుని మందిరములో
అధిపతియైన అహీటూబు కుమారుడైన యెరాయోతునకు పుట్టిన సాదోకు కుమారుడగు మెషుల్లామునకు కలిగిన
హిల్కీయా కుమారుడైన అజర్యా; 12 మల్కీయా కుమారుడగు పషూరునకు పుట్టిన యెరోహాము కుమారుడైన
అదాయా ఇమ్మేరు కుమారుడైన మెషిల్లేమీతునకు పుట్టిన మెషుల్లామునకు కుమారుడైన యహజేరాకు జననమైన
అదీయేలు కుమారుడగు మశై. 13 మరియు తమ పితరుల యిండ్లకు పెద్దలైన వెయ్యిన్ని యేడువందల అరువది
మంది కుటుంబీకులు. వీరు దేవుని మందిరసేవా సంబంధమైన కార్యములయందు మంచి గట్టివారు. 14 మరియు
లేవీయులలో మెరారి సంతతివాడైన హషబ్యా కుమారుడగు అజ్రీకామునకు పుట్టిన హష్షూబు కుమారుడైన
షెమయా, 15 బక్బక్కరు, హెరెషు, గాలాలు, ఆసాపు కుమారుడగు జిఖ్రీకి పుట్టిన మీకా కుమారుడైన మత్తన్యా, 16
యెదూతోను కుమారుడైన గాలాలునకు పుట్టిన షెమయా కుమారుడైన ఓబద్యా, నెటోపాతీయుల గ్రామములలో
కాపురమున్న ఎల్కానా కుమారుడైన ఆసాకు పుట్టిన బెరెక్యా. 17 ద్వారపాలకులు ఎవరనగా షల్లూము అక్కూబుటల్మోను
అహీమాను అనువారును వారి సహోదరులును. వీరిలో షల్లూము పెద్ద. 18 లేవీయుల సమూహములలో వీరు
తూర్పుననుండు రాజు గుమ్మమునొద్ద ఇంతవరకు కాపురము చేయుచున్నారు. 19 మరియు కోరహు కుమారుడగు
ఎబ్యాసాపునకు పుట్టిన కోరే కుమారుడైన షల్లూమును వాని పితరుని యింటివారును వాని సహోదరులగు
కోరహీయులును సేవాసంబంధమైన పనిమీద నుండి గుడారమునకు ద్వారపాలకులై యుండిరి; వారి పితరులు
యెహోవాపాళెమునకు కావలివారై యుండి ప్రవేశ స్థలమును కాయుచుండిరి. 20 ఎలియాజరు కుమారుడైన
ఫీనెహాసను మునుపు వారి మీద అధికారియైయుండెను; యెహోవా అతనితోకూడ నుండెను. 21 మరియు మెషెలెమ్యా
కుమారుడైన జెకర్యా సమాజపు గుడారముయొక్క ద్వారమునకు కావలి. 22 గుమ్మముల యొద్ద ద్వారపాలకులుగా
ఏర్పడిన వీరందరు రెండువందల పన్నిద్దరు; వీరు తమ గ్రామముల వరుసను తమ వంశావళి

చొప్పున సరిచూడబడిరి; వీరు నమ్మదగినవారని దావీదును దీర్ఘదర్శియగు సమూయేలును వీరిని నియమించిరి. 23 వారికిని వారి కుమారులకును యెహోవా మందిరపు గుమ్మములకు, అనగా గుడారపు మందిరము యొక్క గుమ్మములకు వంతుల చొప్పున కావలికాయు పని గలిగియుండెను. 24 గుమ్మముల కావలివారు నాలుగు దిశలను, అనగా తూర్పును పడమరను ఉత్తమునను దక్షిణమునను ఉండిరి. 25 వారి సహోదరులు తమ గ్రామములోనుండి యేడేసి దినముల కొకసారి వారియొద్దకు వచ్చుటకద్దు. 26 లేవీయులైన నలుగురు ప్రధాన ద్వారపాలకులు ఉత్తరవాదులై యుండిరి; దేవుని మందిరపు గదులమీదను బొక్కసములమీదను ఆ లేవీయులు ఉంచబడి యుండిరి. 27 వారు దేవుని మందిరమునకు కావలివారు గనుక వారి కాపురములు దానిచుట్టు ఉండెను. ప్రతి ఉదయమున మందిరపు వాకిండ్లను తెరచుపని వారిదే. 28 వారిలో కొందరు సేవోపకరణములను కనిపెట్టువారు, వారు లెక్కచొప్పున వాటిని లోపలికి కొనిపోవలెను, లెక్కచొప్పున వాటిని వెలుపలికి తీసికొనిరావలెను. 29 మరియు వారిలో కొందరు మిగిలిన సామాగ్రి మీదను పరిశుద్ధమైన పాత్రలన్నిటి మీదను ఉంచబడియుండిరి; సన్నపు పిండియు ద్రాక్షారసమును నూనెయు ధూపవర్గమును వారి అధీనము చేయబడెను. 30 యాజకుల కుమారులలో కొందరు సుగంధవర్గములను పరిమళ తైలమును చేయుదురు. 31 లేవీయులలో కోరహు సంతతివాడైన షల్లూమునకు పెద్దకుమారుడైన మత్తిత్యా పిండివంటలమీద నుంచబడెను. 32 వారి సహోదరులగు కహాతీయులలో కొందరికి విశ్రాంతి దినమున సముఖపు రొట్టెలు సిద్ధము చేయు పని కలిగియుండెను. 33 లేవీయుల పితరులలో పెద్దలైన గాయకులు రాత్రింబగళ్లు పని విచారణ కలిగియున్న హేతువుచేత వారు కడమ పనుల విచారణ లేకుండ తమ గదులలోనుండిరి. 34 వీరు తమ వంశపట్టీల చొప్పున లేవీయుల పితరులలో పెద్దలైనవారు. వీరు యెరూషలేమునందు కాపురముండిరి. 35 గిబియోను తండ్రి యైన యెహీయేలు గిబియోనులో కాపురముండెను, అతని భార్యపేరు మయకా. 36 ఇతని పెద్దకుమారుడు అబ్దోను; సూరు కీషు బయలు నేరు నాదాబు 37 గెదోరు అహ్యో జెకర్యా మిక్లోతు తరువాత పుట్టినవారు. 38 మిక్లోతు షిమ్యానును కనెను. వీరు యెరూషలేము వాసులగు తమ సహోదరులతో కూడ తమ సహోదరులకు ఎదురుగానున్న యిండ్లలోనే కాపురముండిరి. 39 నేరు కీషును కనెను, కీషు సౌలును కనెను, సౌలు యోనాతానును మల్కీషూవను అబీనాదాబును ఎష్బయలును కనెను. 40 యోనాతాను కుమారుడు మెరీబ్బయలు, మెరీబ్బయలు మీకాను కనెను. 41 మీకా కుమారులు పీతోను మెలెకు తరేయ (ఆహాజు) 42 ఆహాజు యరాను కనెను; యరా ఆలెమెతును అజ్మావెతును జిమ్రీని కనెను, జిమ్రీ మోజాను కనెను. 43 మోజా బిన్యాను కనెను, రెఫాయా బిన్యాకు కుమారుడు, ఎలాశా రెఫాయాకు కుమారుడు, ఆజేలు ఎలాశాకు కుమారుడు. 44 ఆజేలునకు ఆరుగురు కుమారులుండిరి; వారు అజ్రీకాము బోకెరు ఇష్మాయేలు షెయర్యా ఓబద్యా హానాను అను పేళ్లుగలవారు; వీర ఆజేలు కుమారులు.

# 1 Chronicles 9

[1]So all Israel were reckoned by genealogies; and, behold, they were written in the book of the kings of Israel and Judah, who were carried away to Babylon for their transgression.

[2]Now the first inhabitants that dwelt in their possessions in their cities were, the Israelites, the priests, Levites, and the Nethinims.

[3]And in Jerusalem dwelt of the children of Judah, and of the children of Benjamin, and of the children of Ephraim, and Manasseh;

[4]Uthai the son of Ammihud, the son of Omri, the son of Imri, the son of Bani, of the children of Pharez the son of Judah.

[5]And of the Shilonites; Asaiah the firstborn, and his sons.

[6]And of the sons of Zerah; Jeuel, and their brethren, six hundred and ninety.

[7]And of the sons of Benjamin; Sallu the son of Meshullam, the son of Hodaviah, the son of Hasenuah,

[8]And Ibneiah the son of Jeroham, and Elah the son of Uzzi, the son of Michri, and Meshullam the son of Shephathiah, the son of Reuel, the son of Ibnijah;

[9]And their brethren, according to their generations, nine hundred and fifty and six. All these men were chief of the fathers in the house of their fathers.

[10]And of the priests; Jedaiah, and Jehoiarib, and Jachin,

[11]And Azariah the son of Hilkiah, the son of Meshullam, the son of Zadok, the son of Meraioth, the son of Ahitub, the ruler of the house of God;

[12]And Adaiah the son of Jeroham, the son of Pashur, the son of Malchijah, and Maasiai the son of Adiel, the son of Jahzerah, the son of Meshullam, the son of Meshillemith, the son of Immer;

[13]And their brethren, heads of the house of their fathers, a thousand and seven hundred and threescore; very able men for the work of the service of the house of God.

[14]And of the Levites; Shemaiah the son of Hasshub, the son of Azrikam, the son of Hashabiah, of the sons of Merari;

[15]And Bakbakkar, Heresh, and Galal, and Mattaniah the son of Micah, the son of Zichri, the son of Asaph;

[16]And Obadiah the son of Shemaiah, the son of Galal, the son of Jeduthun, and Berechiah the son of Asa, the son of Elkanah, that dwelt in the villages of the Netophathites.

17And the porters were, Shallum, and Akkub, and Talmon, and Ahiman, and their brethren: Shallum was the chief;

18Who hitherto waited in the king's gate eastward: they were porters in the companies of the children of Levi.

19And Shallum the son of Kore, the son of Ebiasaph, the son of Korah, and his brethren, of the house of his father, the Korahites, were over the work of the service, keepers of the gates of the tabernacle: and their fathers, being over the host of the LORD, were keepers of the entry.

20And Phinehas the son of Eleazar was the ruler over them in time past, and the LORD was with him.

21And Zechariah the son of Meshelemiah was porter of the door of the tabernacle of the congregation.

22All these which were chosen to be porters in the gates were two hundred and twelve. These were reckoned by their genealogy in their villages, whom David and Samuel the seer did ordain in their set office.

23So they and their children had the oversight of the gates of the house of the LORD, namely, the house of the tabernacle, by wards.

24In four quarters were the porters, toward the east, west, north, and south.

25And their brethren, which were in their villages, were to come after seven days from time to time with them.

26For these Levites, the four chief porters, were in their set office, and were over the chambers and treasuries of the house of God.

27And they lodged round about the house of God, because the charge was upon them, and the opening thereof every morning pertained to them.

28And certain of them had the charge of the ministering vessels, that they should bring them in and out by tale.

29Some of them also were appointed to oversee the vessels, and all the instruments of the sanctuary, and the fine flour, and the wine, and the oil, and the frankincense, and the spices.

30And some of the sons of the priests made the ointment of the spices.

31And Mattithiah, one of the Levites, who was the firstborn of Shallum the Korahite, had the set office over the things that were made in the pans.

32And other of their brethren, of the sons of the Kohathites, were over the shewbread, to prepare it every sabbath.

[33]And these are the singers, chief of the fathers of the Levites, who remaining in the chambers were free: for they were employed in that work day and night.

[34]These chief fathers of the Levites were chief throughout their generations; these dwelt at Jerusalem.

[35]And in Gibeon dwelt the father of Gibeon, Jehiel, whose wife's name was Maachah:

[36]And his firstborn son Abdon, then Zur, and Kish, and Baal, and Ner, and Nadab.

[37]And Gedor, and Ahio, and Zechariah, and Mikloth.

[38]And Mikloth begat Shimeam. And they also dwelt with their brethren at Jerusalem, over against their brethren.

[39]And Ner begat Kish; and Kish begat Saul; and Saul begat Jonathan, and Malchishua, and Abinadab, and Eshbaal.

[40]And the son of Jonathan was Meribbaal: and Meribbaal begat Micah.

[41]And the sons of Micah were, Pithon, and Melech, and Tahrea, and Ahaz.

[42]And Ahaz begat Jarah; and Jarah begat Alemeth, and Azmaveth, and Zimri; and Zimri begat Moza;

[43]And Moza begat Binea; and Rephaiah his son, Eleasah his son, Azel his son.

[44]And Azel had six sons, whose names are these, Azrikam, Bocheru, and Ishmael, and Sheariah, and Obadiah, and Hanan: these were the sons of Azel.